అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 30 జూన్ 2023 పేజీలు : 04

# అమృత్‌రాజ్‌కు అండగా జడ్పీ పాలక వర్గం

## - నూతన డిప్యూటీ సీఈఓ చేరికపై నేడు తేలనున్న భవితవ్యం



**అనంతపురం సిటీ, జూన్ 29 ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓగా విధులు నిర్వర్తిస్తూ సస్పెన్షన్‌కు గురైన అమృత్‌రాజ్‌కు అండగా జడ్పీ పాలక వర్గం నిలుస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జడ్పీ డిప్యూటీ సీఈఓగా లలితా భాయిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అయితే ఆమె విధులలో చేరేందుకై పాలక వర్గంను మర్యాద పూర్వకంగా కలవక పోగా నేరుగా కలెక్టర్‌ను కలవడం, పాలక వర్గం వద్దకు తిరిగి వచ్చిన సమయంలో కూడా చైర్మన్‌తో మాట్లాడిన తీరు కూడా సమంజసంగా లేకపోవడం వంటి కారణాలతో ఆమెను విధుల్లోకి తీసుకునేందుకు పాలక వర్గం విముకత వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఉన్న సిఇఒ, డిప్యూటీ సీఈఓలు సమన్వయంతో పని చేస్తున్నారని, నూతనంగానియమితులైన డిప్యూటీ సీఈఓకు జడ్పీ చైర్మన్ సూచించినట్లు సమాచారం. అయితే జడ్పీ చైర్మన్‌కు కూడా ఆమె అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఇదే అంశాన్ని జడ్పీ చైర్మన్ అధికారులతోపాటు ముఖ్య నేతల దృష్టికి తీసుకెళ్లి విధుల్లో చేరకముందే ఈ విధంగా వ్యవహరిస్తున్న ఆమెతో తాము కలిసి ఏ విధంగాపని చేయించుకోవాలని వారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. లలితా భాయి ఉత్తర్వులను రద్దు చేస్తామని పార్టీలోని ముఖ్య నేతలతోపాటు రాష్ట్ర ఉన్నతాధికారులు కూడా జడ్పీ చైర్మన్‌ను వివరించినట్లు తెలుస్తోంది. అయితే అనూహ్యంగా డిప్యూటీ సీఈఓ అమృతరాజ్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం సంచలనాత్మకంగా మారింది. కనీసం వివరణ కూడా కోరకుండా సంజాయిషీ నోటీసు కూడా ఇవ్వకుండా ఏ విధంగా సస్పెండ్ చేస్తారని పాలక వర్గ ప్రశ్నిస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ డిప్యూటీ సీఈఓగా నియమితులైన లలితా భాయి ఉత్తర్వులను రద్దు చేయించాలని జడ్పీ పాలక వర్గం పట్టుబట్టినట్లు సమాచారం. అయితే శుక్రవారం డిప్యూటీ సీఈఓగా నియమితులైన లలితా భాయి కోరికపై స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఏది ఏమైనా డిప్యూటీ సీఈఓ వివాదం రోజుకొక మలుపు తిరుగుతోంది.

# క్రమశిక్షణ, అంకితభావంతో విధులు చేపట్టాలి

## ట్రైనీ డీఎస్పీలతో డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి ముఖాముఖి





ట్రైనీ డీఎస్పీలతో ముఖాముఖిలో మాట్లాడుతున్న డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి, ముఖాముఖిలో పాల్గొన్న ట్రైనీ డీఎస్పీలు

**అనంతపురం, , జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి**

సమాజపరంగాను, వృత్తిపరంగాను, పరాదర్శకతతోను, నిజాయితీతోను, క్రమశిక్షణతోను, అంకితభావంతోను విధులను నిర్వర్తించాలని ట్రైనీ డీఎస్పీలకు డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి సూచించారు. అనంతపురంలో శిక్షణ పొందుతున్న ట్రైనీ డీఎస్పీలతో డిజిపి గురువారం ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ట్రైనీ డీఎస్పీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వ్యక్తిగతంను ఇటు ప్రజలకు, అటు పోలీసు వ్యవస్థకు తమ విధులలో మెరుగైన సేవలు అందించాలని అన్నారు. పోలీసు వ్యవస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మిగతా 3 లో

# యథేచ్ఛగా సహజ వనరుల దోపిడీ

- ఇసుక దోపిడీలో కాపు ప్రధాన భాగస్వామి
- వైసీపీ నాయకుల గుత్తాధిపత్యంలోనే ఆసుక రీచ్లు
- ఇసుకాసురుల ఆగడాలను కట్టడి చేయండి
- కాలవ డిమాండ్



ఇసుక రీచ్‌ను పరిశీలిస్తున్న దృశ్యం



ఇసుక రీచ్ వద్ద మాట్లాడుతున్న దృశ్యం

**రాయదుర్గం,జూన్ 29,ప్రభాతవార్త:**

ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో సహజ వనరుల దోపిడీ యథేచ్ఛగా సాగుతోందని మాజీ మంత్రి,పోలిట్ బూకయరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. గురువారం అయన కణేకల్లు మండలం రచ్చుమర్రి సమీపంలో ఇసుక రీచ్‌ను సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు బికె.పార్థసారథి,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలతో కలసి సందర్శించారు.భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో బుధవారం వారు రాయదుర్గం నియోజకవర్గంలో జన్సు యాత్ర మిగతా 3 లో

## ప్రశాంతి నిలయంలో ఘనంగా

# ఆషాడ ఏకాదశి వేడుకలు







ప్రశాంతి నిలయంలో ఏకాదశి పర్వదిన వేడుకల దృశ్యమాలిక



**పుట్టపర్తిటౌన్, జూన్ 29, ప్రభాతవార్త**

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో ఆషాడ ఏకాదశి పర్వదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభామండపంలో గల శ్రీసత్యసాయిబాబ మహాసమాధిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం వేదపఠనంతో వేడుకలు ప్రారంభం కాగా, మహారాష్ట్రకు చెందిన చిన్నారులు విట్టలబర్వా అనే నాటికను ప్రదర్శించారు. ఈ నాటిక భక్తులను అమితంగా ఆకట్టుకుంది. ప్రతి సంవత్సరంలాగే ఈ యేట కూడా మహారాష్ట్ర మరియు గోవా రాష్ట్రాలకు చెందిన దాదాపు 2000 మంది సత్యసాయి భక్తులు పల్లకిలో బాబా వారి చిత్రపటాన్ని మోస్తూ దాదాపు మూడు రోజుల పాటు ధర్మవరం నుండి పాదయాత్రతో బుధవారం ప్రశాంతి నిలయం చేరుకున్నారు. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ పల్లకిని బాబా మహాసమాధి వద్ద ఉంచి బాబా ఆశీస్సులు పొందారు. అనంతరం సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షులు ధర్మేష్ విద్యా మాట్లాడుతూ, ఆషాఢ ఏకాదశి పర్వదిన విశిష్టతీఉ వివరిస్తూ అనేక దశాబ్దాలుగా ఈ దిండి పల్లకి యాత్రను నిర్వహిస్తున్నామని, స్వామితో ఉన్న అనుభవాలను నెమరువేసుకున్నారు. తిరిగి సాయంత్రం నిర్వహించిన సంగీత గానకచేరి భక్తులు అమితంగా అలరించింది. ఈ కార్యక్రమం మంగళహారతితో ముగియగా, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేశ విదేశాలకు చెందిన వేలాది మంది భక్తులు పాల్గొనడంతో ప్రశాంతి నిలయం కిటకిటలాడింది.

# వైష్ణవ ఆలయాల్లో ఆషాడశుద్ధ ఏకాదశి పూజలు





శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసులు , స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు





కుంకుమార్చనలు చేస్తున్న భక్తులు , శ్రీమహాలక్ష్మి అమ్మవారు

**అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 29 ప్రభాతవార్త**

మానవునికి భూమి మీద ఒక సంవత్సరం గడిచేటప్పటికి దేవతలకు ఒక రోజు గడుస్తుంది. 24 పక్షాలను 24 గంటలుగా పరిగణిస్తారు దేవతలు. అయితే శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్లే సమయాన్ని "ఆషాడ శుద్ధ ఏకాదశి" లేదా "శయన ఏకాదశి" అని అంటారని పురాణాలు చెబుతున్నాయి. ఈ ఏకాదశి నుండే హిందూ పండుగలు మొదలవుతాయి. అందువల్ల దీనిని తొలి ఏకాదశి అంటారు. తొలిఏకాదశి పురస్కరించుకుని నగరంలోని వైష్ణవ ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. ఆర్ఎఫ్ రోడ్డులోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మూలవిరాట్టుకు పంచామృతాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు.

స్వామివారికి తులసిమాలలతో పుష్పహారాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. స్వామివారి దివ్య మంగళస్వరూపాన్ని చూసి భక్తులు గోవింద నామాలు పటించారు. అదేవిధంగా ఆలయంలో ప్రతి గురువారం నాడు శ్రీమహాలక్ష్మి అమ్మవారికి కోటి కుంకుమార్చన పూజలు నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా ఆలయంలోని ప్రాంగణంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని బంగారు ఆభరణాలతో పట్టు వస్త్రాలతో నయన మనోహరంగా అలంకరించారు. మహిళలు అమ్మవారి చిత్రపటాన్ని ఉంచుకుని కుంకుమార్చనలు చేశారు. మహా మంగళహారతి, అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# వర్షాలొస్తున్నాయ్.. సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ముంచుకొస్తోంది..?

-ప్రధాన కాల్వలతో పాటు చిన్నపాటి మురికికాల్వలు చెత్తాచెదారంతో నిండిపోయాయ్..

- నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్థం.! - నిర్లక్ష్యంలో పాలకులు, అధికారయంత్రాంగం..!!









శ్రీకంఠం సర్కిల్‌నుంచి బస్టాండు మీదుగా గుత్తిరోడ్డుకు వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపుల చెత్తాచెదారంతో పేరుకుపోయిన మురికికాల్వలు

**అనంతపురం, జూన్ 29 ప్రభాతవార్త**

వర్షాలు వస్తున్నాయ్.. సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ముంచుకొ స్తోంది.. నగరంలో ప్రధాన రహదారులతో పాటు చిన్నపాటి మురికికాల్వలు మట్టి, చెత్తచెదారంతో నిండిపోయాయి. పాలకులు, అధికారయంత్రాంగం నిర్లక్ష్యంతో నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్థంగా మారిపోతోంది. 'చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా' వర్షాలు వచ్చి మురికినీరు రోడ్లపై పొర్లితే ఆఘమేఘాల మీద అత్యవసర పనుల పేరుతో మరింత సొమ్ము చేసుకోవాలనే తపన తప్పా, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఓ ప్రణాళికాబద్ధంగా పారిశుద్ధ్యంపై దృష్టి సారించని దుస్థితి మన నగర దుస్థితి.

నగరంలోని ప్రధాన మురికికాల్వలైన నడిమివంక, మరువవం కల్లో కనీసం ఏడాది ఒకసారైన పూడిక తీయాల్సింది. ఈ కాల్వల్లో పెద్ద పెద్ద షాపుల్లోని చెత్తాచెదారంతో వివిధ రకాల నిరుపయోగమైన వస్తువులు పడేస్తుంటారు. దీనివల్ల ఈ చెత్తాచెదారం నీటిప్రవాహంలో మట్టిగా మారిపో తుందన్న విషయం తెలిసిందే. దీంతో రోజు రోజుకు కాల్వలు పూడిపోవడం, అందులో వేసే చెత్తచెదారం కుప్పలు తెప్పలుగా చేరుకుని మురికినీరు, వర్షపు నీరు సజావుగా వెళ్లేలేవు. దీంతో ఓ మోస్తారు వర్షాలు వస్తే పరిసర ప్రాంత నివాసాల్లోకి, రోడ్లపైకి వెళ్లడం ఆనవాయితీగా మారుతోంది. అదేవిధంగా వర్షాలు వస్తే నగరంలోని శ్రీకంఠం సర్కిల్, బస్టాండు ప్రాంతంలో వర్షపు నీరు ప్రవహించడానికి కాల్వలు సక్రమంగా లేకపోవడం, వున్నటువంటి కాల్వలు చెత్త,మట్టితో నిండిపోయి రోడ్లపైకి వర్షపు నీరుతో పాటు మురికినీరు చేరుకుంటున్న దుస్థితి. దీంతో నిత్యం రద్దీ వుండే ఈ శ్రీకంఠం సర్కిల్ ప్రాం తంతో బస్టాండు నుంచి ఇటు గుత్తి రోడ్డు వెళ్లే ప్రధాన రహదారి, అటు శ్రీనివాసనగర్ నుంచి క్రాంతి హాస్పిటల్ వైపు వచ్చే ప్రాధాన రహదారులకు ఇరువైపుల వున్న మురికికాల్వలు ఎక్కడా చూసినా చెత్తాచెదారంతో నిండి పోయి, కాల్వలు మూడవ వంతు మట్టితో కూరుకుపోగా, ఆ మట్టిపై నుంచి మురికినీరు ప్రవహిస్తున్నాయి. ఈ రోడ్లవెంబడి నడిచివెళ్లే పాదాచారులకు దుర్వాసన వెదజల్లుతోంది. అదేవిధంగా నగరంలో పలుప్రాంతాల్లో మధ్య, చిన్నతరహా మురికికాల్వలు చెత్తాచెదా రంతో మట్టిగా మారిపోయిన దుస్థితి. గతంలో పారిశుద్ధ్య పర్యవేక్షణ అధికారికి ఐదారుమంది



సహాయకులుగా వుండేది. అప్పట్లోనే ప్రణాళికను రూపొందించుకుని ప్రజల ఇబ్బందులకు గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకునేవారు. అయితే ప్రస్తు తం సచివాలయ వ్యవస్థతో పర్యవేక్షణకు ప్రతి సచివాలయానికి ఒక పర్యవేక్షణ అధికారిని ప్రభుత్వం నియమించింది. వీరందరికీ వారి వారి ప్రాంతాల్లో ఎక్కడా శానిటేషన్ సమస్య వుందన్న విషయం పూర్తిగా అవగాహన వుంది. దీనివల్ల దశలవారీగా సమస్యలను పరిష్కరించేందుకు ఎంతో వీలుంది. గతంలో పర్యవేక్షణకు అధికారయంత్రాంగం లేకపోయినా ప్రతి ఏటా కనీసం ప్రధాన మురికికాల్వల్లో పూడికను తీసి వర్షాకాలంలో వీలైనంతవరకు సమస్యలు రాకుండా మందస్తు చర్యలు చేపట్టేవారు. అదేవిధంగా మధ్య, చిన్న తరహా మురికికాల్వల్లో ఏడాదిలో రెండు, మూడు మిగతా 3 లో

02ATP27_02ATP27.qxd 29-06-2023 PM 10:34 Page 1



## కాబోయే కన్వీనర్ ఎవరు..?

- బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు అవకాశం కల్పిస్తారా
- కన్వీనర్ ఎంపిక ఆలస్యంలో మతలబేంటి

**చిలమత్తూరు, జూన్ 29 ప్రభాతవార్త** : మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నియామకంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సారి బిసి, ఎస్‌సి, ఎస్‌టి సామాజిక వర్గాల నుండి కన్వీనర్ పదవికి అవకాశం కల్పిస్తారన్న విషయం ఇక్కడ ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల ప్రభుత్వ పరీక్షలు వ్రాసి వివిధ కారణాలతో పెండింగ్‌లో వున్న డిఎస్‌సి అభ్యర్థుల ఫలితాల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ చిలమత్తూరు మండల కన్వీనర్‌గా వున్న రంగారెడ్డికి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా అవకాశం రావడం జరిగింది. దీంతో కన్వీనర్ పదవికి పార్టీలో కొందరు ఎవరికి వారు ఆశావాహులుగా సైలెంట్‌గా తమ తమ పాచికలను పారుస్తూ వున్నారు. ఈ తరుణంలోనే పార్టీ పటిష్టతను, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని, ప్రజల సమస్యల పట్ల పరిష్కార మార్గాలను చూపి ముఖ్యంగా టిడిపి కార్యకర్తలు, నాయకులను కలుపుకుంటూ ఐక్యతతో పార్టీ కోసం పనిచేసే వ్యక్తులు పార్టీలో ఎవరున్నారు, వారి విధి విధానాలు మునుపటి నుండి ఎలా వున్నాయి అనే వివిధ అంశాల్లో పార్టీ అధిష్టానం ఆలోచిస్తోందని అందుకే కన్వీనర్ ఎంపిక పట్ల ఆలస్యమవడం కారణమని చర్చలు జరుగుతున్నాయి. ఇక గడిచిన రోజుల్లోకి వెళితే ఓ ఇద్దరు నాయకుల అంతర్గత మనస్తాపాలు వారు వారు కన్వీనర్లుగా పనిచేసినప్పుడు స్వార్థానికి పార్టీని వాడకంతో కొంత మేర పార్టీకు నష్టం వాటిల్లిందని దీంతో పాటు పార్టీ వ్యతిరేక కార్యకలాపాల్లో పాలు పంచుకున్న వారిని సహించేదిలేదంటూ సాక్ష్యాత్తు అధిష్టానమే కొంత మంది నాయకులను సస్పెండ్ చేసిన విషయం ఇక్కడ లేకపోలేదు. సార్వత్రిక ఎన్నికలు కూడా దగ్గరపడుతున్న సమయంలో మండలంలోని పార్టీ క్యాడర్ దిశా నిర్దేశం చేసి ముందుకు నడపాల్సిన బాధ్యతతో కూడుకున్న కన్వీనర్ పదవి ఎంపిక ఆలస్యానికి ఏంటి కారణాలు అన్ని విషయాలను అధిష్టానమే ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక కన్వీనర్ పదవి కోసం ఆశావాహులుగా వున్న అభిప్రాయాలు బయటకు చెబితే తమ ఉనికికే అసలుకే మోసం వస్తే తమ దిక్కెవ్వరని సైలెంట్‌గా వుండడం ముఖ్యంగా పార్టీలో సీనియర్ నాయకుడిగా మాజీ జెడ్‌పిటిసి లక్ష్మీనారాయణరెడ్డికి సైతం ఆరోగ్యం క్షీణించడం ఫోకస్ చేయలేకపోవడం, ఇతరత్రా సీనియర్ నాయకులు సైతం సరైన సమయం కోసం వేచిచూస్తుండడం పార్టీలో నెలకొంది. బడుగు, బలహీన వర్గాల పార్టీ అని చెబుతూ అట్టడుగు వర్గాల నుండి సామాన్య మధ్య తరగతి వర్గాలతో పాటు అగ్ర వర్గాల వరకు మునుపటి నుండి టిడిపిలో మంచి క్యాడర్ నడిపించే కన్వీనర్ ఎవరు, కార్యకర్తలు, నాయకుల సమాలోచన నిర్ణయాలు తెలిపేందుకు సమావేశాలు అధిష్టానం ఏర్పాటు చేసి త్వరితగతిన అధిష్టానం కన్వీనర్ అభ్యర్థి ప్రక్రియ పూర్తి చేస్తుందో లేదో వేచిచూడాల్సిందే.

## ఇద్దరు నకిలీ పోలీసుల అరెస్ట్

**లేపాక్షి, జూన్ 29 ప్రభాతవార్త** : మండలంలోని వడ్డిపల్లి గ్రామంలో స్పెషల్ ఎక్సైజ్ పోలీసులమని చెప్పి వడ్డే జయకీర్తి అనే వ్యక్తి ఇంటి వద్దకు వెళ్లి తనిఖీలు నిర్వహించి అతని వద్ద నుండి డబ్బులు డిమాండ్ చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ మునీర్‌అహ్మద్ తెలిపారు. చరణ్, జ్యోతిష్ అనే ఇద్దరు వ్యక్తులది శ్రీకంఠాపురం హిందూపురం పట్టణం. గతంలో వీరు ఎస్‌పిఒలుగా హిందూపురం సెబ్ సిఐ వద్ద డ్రైవర్‌గా మరియు ఇతర డ్యూటీల్లో పనిచేసేవారని సెబ్ అధికారులకు రైడ్ చేసినప్పుడల్లా వారితో పాటు వెళ్లి తనిఖీలు నిర్వహించినప్పుడు ఎక్కడ మద్యం అమ్ముతారు అనే వివరాలు తెలుసుకున్నారన్నారు. అయితే ప్రస్తుతం వీరిద్దరు ఎలాంటి పనిచేయకుండా వున్నారని సులభంగా డబ్బు సంపాదించే మార్గం ఎన్నుకుని ఈ క్రమంలో స్పెషల్ ఎక్సైజ్ పోలీసులమని చెప్పి చరణ్, జ్యోతిష్ ఇద్దరు సోమవారం సాయంత్రం లేపాక్షి మండలం వడ్డిపల్లి గ్రామానికి వెళ్లి అక్కడ మేము స్పెషల్ ఎక్సైజ్ పోలీసులమని చెప్పి వడ్డే జయకీర్తి ఇంటి వద్దకు వెళ్లి తనిఖీలు నిర్వహిస్తామని చెప్పి ఆయన ఇంటిలో నాలుగు మద్యం ప్యాకెట్లు దొరకగా నువ్వు మద్యం అమ్ముతున్నావని బెదిరించి అతన్ని తనిఖీ చేయగా అతని వద్ద డబ్బులు లేవని అతని ఫోన్ ద్వారా 6 వేల రూపాయలను కరియప్ప, చరణ్ బంధువుకి ఫోన్ పే ద్వారా అతని ఫోన్ తీసుకుని ట్రాన్స్‌ఫర్ చేసి అతన్ని బెదిరించి అక్కడి నుండి వెళ్లిపోతూ పక్కనే వున్న మరో మహిళ వద్ద నుండి 3 వేల రూపాయలను లాక్కున్నారనే ఫిర్యాదుపై కేసు నమోదు చేసి ఎస్‌పి ఆదేశాల మేరకు హిందూపురం డిఎస్‌పి పర్యవేక్షణలో సిఐ హిందూపురం రూరల్ సర్కిల్ సూచన మేరకు లేపాక్షి ఎస్ఐ తన సిబ్బందితో పాటు దర్యాప్తును ముమ్మరం చేసి కేసు నమోదు చేసి కొన్ని గంటల్లోనే ఇద్దరు ముద్దాయిలైన చరణ్, జ్యోతిష్ అలియాస్ సంజీవ, అలియాస్ కళ్యాణ్‌లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు సెల్‌ఫోన్లు, ఒక మోటర్‌సైకిల్ స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్ఐ తెలిపారు. లేపాక్షి మండల ప్రజలు ఎవరైనా సరే స్పెషల్ పోలీసులమంటూ మీ వద్దకు వస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ లేదా సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తెలియచేయాలన్నారు. ఇలా ఎవరైనా పోలీసులుగా వ్యవహరించి దొంగతనాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## మనకోసం మన సభ పోస్టర్ల విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న నేతలు

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 29 ప్రభాతవార్త** : నియోజకవర్గ కేంద్రంలో శ్రీ కృష్ణ మందిరంలో మన కోసం మన సభ పాంలెట్స్, పోస్టర్లు విడుదల చేస్తూ జులై 9వ తేదిన మన నాయకులు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ జీ సభకు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామిక వేత్త జికె కృష్ణమూర్తి, మాజీ సర్పంచు వసుందరమ్మ, యాదవ సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు శెట్టూరు ఉపాధ్యాయులు రవి, కంబాలపల్లి శివన్న, ఏర్రంపల్లి కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు నాగరాజు, కృష్ణ మందిరం మేనేజర్ కృష్ణ, బాలశీన, బొమ్మలింగ, కిషోర్, శేషు, వీరేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల దగ్గర గట్టిగా మాట్లాడి నియోజకవర్గ అభివృద్ధి పనులు చేయిస్తే దాన్ని రౌడీ ఇజం అంటారా..



మాట్లాడుతున్న ఉన్నం మారుతి చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 29 ప్రభాతవార్త** : అధికారుల దగ్గర నియోజకవర్గం అభివృద్ధి కోసం గట్టిగా మాట్లాడి పనులు చేయిస్తే దాన్నే రౌడీ ఇజం అంటారని మీకు తెలిసింది. కానీ మా దృష్టిలో అది అభివృద్ధి చేయడంలో మాకు ఉన్న చిత్తశుద్ధి మీరు ఎలాగో కర్ణాటక ప్రాంతం నుంచి ఇక్కడికి వచ్చారు కాబట్టి మీకు అవి తెలియకపోవచ్చు మీరు అభివృద్ధి చేయలేక ఉన్నం కుటుంబాన్ని రౌడీలు అంటునా్రు. మీ పార్టీలో మిమ్మల్ని ఎవరైనా ఎదిరిస్తే వాళ్ల ఇళ్లల్లో జింక మాసం, నెమలి మాంసం పెట్టించి అక్రమ కేసులు పెట్టించే చరిత్ర మీది అని టీడీపీ యువనాయకుడు డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి మండిపడ్డారు. గురువారం ఉన్నం క్యాంపు కార్యాలయం నుంచి యువ నాయకుడు డా.ఉన్నం మారుతి చౌదరి మీడియాతో మాట్లాడారు.

## తీవ్ర తాగునీటి ఎద్దడి పట్టించుకోని అధికారులు

**బ్రహ్మసముద్రం జూన్ 29 ప్రభాతవార్త,** : మండలం పరిధిలోని చెలిమేపల్లి గ్రామంలో గత నెలరోజులుగా తాగునీటి ఎద్దడి నెలకొన్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామంలోనే సచివాలయంవున్నా అధికారులకు సమస్యలు కనపడవని ప్రజలు వాపోతున్నారు. నెలరోజుల క్రితం మోటర్ కాలిపోతే దాన్ని బాగుచేయించకపోవడంతో నీటిఎద్దడి ఎర్పడిందని అన్నారు. ఉన్న ఒక్కమోటర్‌లో నీరు తక్కువగా వస్తాయని గ్రామానికి సరిపోవని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్య తీర్చాలని కోరుతున్నారు

## భక్తి శ్రద్దలతో బక్రీద్



ఈద్గాకు తరలుతున్న ముస్లీం సోదరులు

**డి.హిరేహాళ్ జూన్ 29 ప్రభాతవార్త** : ముస్లీం సోదరులు భక్తి శ్రద్దలతో ఈద్-ఉల్- అధా (బక్రీద్) పండుగను ఘనంగా జరుపుకున్నారు. గురువారం డి.హిరేహాళ్ మండల కేంంద్రం సమీపంలో బళ్ళారి-బెంగుళూరు వెళ్ళే జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రార్థనల కోసం ఈద్గాకు తరలారు. మండల మైనార్టీ నాయకుడు రహంతుల్లా ఆధ్వర్యంలో ముస్లీం సోదరులు ఈద్గావద్దకు చేరుకుని సాంప్రాదాయ బద్ధంగా ఉత్సాహంతో మతపరమైన ప్రార్థనలు భక్తిశ్రద్దలతో ఈద్గా-ఉల్-అధా ప్రార్థనలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మత గురువులు ఈద్గాలో ప్రార్థనలుచేసి అనంతరం దేశంలో సుఖశాంతి నెలకొనాలని, సౌభాగ్యం కలుగాలని శాంంతి భద్రతలకు ఎలాంటి బంగం వాటిల్లరాదని ప్రత్యేంగా ప్రార్థించినట్లు వారు తెలిపారు. అనంతరం ముస్లీం సోదరులు కులమతాల కతీతంగా బక్రీంద్ శభాకాంక్షలు తెలుపుతూ అందరం సుఖ సంతోషాలతో అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవిద్దామని తెలుపుకున్నారు. బక్రీద్ సందర్భంగా డి.హిరేహాళ్ ఎస్.ఐ.రంగడుయాదవ్ తన సిబ్బందితో కలసి ముస్లీం సోదరులకు సంఘీబావం తెలుపుతూ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపి ఎలాంటి దుర్ఘటనలు చోటుచేసుకోకుండ బందోబస్తు ఏర్పాటుచేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. అందుకు మండల మైనార్టీ నాయకుడితో పాటు ముస్లీం సోదరులు ఎస్.ఐ.కు అభినందనలు తెలిపిరు. డి.హిరేహాళ్ మండలంలో మడేనహళ్ళి, మలపనగుడి, పులకుర్తి, బాదనహాళ్, గొడిసెల పల్లి, నాగలాపురం, సోమలాపురం తదితర గ్రామాల్లో ముస్లీం సోదరులు భక్తి శ్రద్దలతో బక్రీద్ పండుగను వారికి అనువైన స్థలాల్లో ప్రార్థనలు చేసుకున్నారు.

## టిడిపి ప్రభంజనం చూసి మంత్రి ఉషాశ్రీ చరణ్‌కువెన్నులో వణుకు మొదలైంది

### - ఉమా మహేశ్వరనాయుడు



మాట్లాడుతున్న ఉమా మహేశ్వరనాయుడు

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 29 ప్రభాతవార్త** : రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర ద్వారా భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపడుతున్న నేపథ్యంలో గురువారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం జన ప్రభంజనం చూసి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ వెన్నులో వణుకు మొదలైందని కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు ఎద్దేవా చేశారు. తేదేపా చేపడుతున్న బస్సు యాత్రపై తాజాగా స్థానిక ఎమ్మెల్యే, రాష్టట మంత్రి ఉషాశ్రీ చరణ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్‌లో ఉమామహేశ్వర్ నాయుడు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. రాష్ట్రంలో తమ నాయకులు చేపడుతున్న భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర ప్రతిచో పూర్తి విజయవంతంగా కొనసాగుతోందని అని న్న వర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కళ్యాణదుర్గంలో చేపట్టిన బస్సు యాత్రకు అశేష ప్రజాదరణ లభించడం, గ్రామ గ్రామాన మహిళలు యువత నీరాజనాలు పలకటం, రచ్చకట్ట కార్యక్రమానికి వేలాది మంది తరలి రావడం చూసి మంత్రి ఉషాశ్రీ చరణ్ వెన్నులో వణుకు మొదలై ఏవేవో మాటలు మాట్లాడుతోందని ఆయన ఎద్దేవా చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో ఏం అభివృద్ధి చేసిందో తెలపాలని, ప్రత్యేకించి కళ్యాణదుర్గం నియోజకవర్గానికి ఎన్నికోట్లు నిధులు తీసుకొచ్చారు. శ్వేతపత్రం విడుదలచేసి మా పార్టీ గురించి నుంచి మాట్లాడితే బాగుంటుందని ఉమా అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజి వార్డుమెంబర్ మృతికి సంతాపం తెలిపిన ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి



మృతునికి సంతాపం తెలియజేస్తున్న ఎంపిపి

**బ్రహ్మసముద్రం జూన్ 29 ప్రభాతవార్త,** : మండలంలోని పిల్లలపల్లి గ్రామంలో మాజి వార్డు మెంబర్ వడ్డే చిన్న ఈరన్న (84) గత కొద్ది రోజులుగా అనారోగ్యంలో భాధపడుతూ ఈరోజు మృతి చెందారు విషయం తెలుసు కొన్న ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి మృతి చెందిన ఈరన్నకు సంతాపం తెలిపి కుటుంభ సభ్యులను రామర్శించారు ఎంపిపి వెంట సర్పంచ్ గోవిందప్ప.మాజి సర్పంచ్ వడ్డే వెంకటేశులు,డీలర్ ధూలప్ప తదితరులు పాల్గోన్నారు

## సింగేపల్లిలో దొంగలు పడ్డారు.. పట్టించుకోని అధికారులు

### - భయాందోళనలో రైతులు, గ్రామస్తులు



మోటార్ల అపహరణకు గురైన దృశ్యం

**బొమ్మనహాళ్, జూన్ 29 ప్రభాతవార్త** : మండలపరిధిలోని సింగేపల్లి గ్రామంలో గత వారం రోజుల నుంచి రోజు విడిచి రోజు వ్యవసాయ పంపు సెట్లు కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళ అపహరించుకుని పోతూన్నరని రైతులు వాపోతున్నారు. ఈసందర్భంగా రైతులతో మాట్లాడుతూ.. అసలే వర్షాలు లేక వేదావతిలో బోరు బావులు వేసుకుని పంటలు సాగు చేస్తున్నామని విద్యుత్ మోటార్లు అపహరించుకుపోవడంపై ఎస్ఐకి ఫిర్యాదు చేశామని వారు తెలిపరాఉ. 26వ తేదిరాత్రి మూడు ఆయిల్ మిషన్లతోపాటు ఒకటి 10హెచ్‌పి మోటారు అపహరణకు గురైందని, 28వ తేది రాత్రి ఐదు మోటార్లు అపహరణకు గురయ్యాయని, ఇలా ఉంటే రాత్రి వేళల్లో పంట పొలాలకు వెళ్లాలన్నా భయంగా ఉందని గ్రామంలో సైతం ప్రజలు ఆందోళకు గురవుతున్నారని వారు తెలిపారు. రైతులకు పంట సాగు చేయడానికి కష్టంగా మారిదంని ఒకే రోజు రాత్రి మూడు ఆయిల్ మిషన్లు పోయాయంటే రాత్రి వేళ వచ్చే దొంగలు చాలా బలమైన వారై ఉంటారని పోలీసులు విచారణ నిర్వహించి నేరస్తులను పట్టుకుని మా మోటార్లు ఇప్పించాలని రైతులు కోరుతున్నారు. సంగమేశ్వర ఆలయం వద్ద గ్రామస్తులు అందరూ కలిసి ఏర్పాటు చేసుకున్న ఆయిల్ మిషన్ ఆలయంలో విద్యుత్ లేని సమయంలో ఉపయోగపడాలని ఏర్పాటు చేసుకున్న ఆయిల్ మిషన్ సైతం అపహరణకు గురి కావడం దురదృష్టకరమని వాపోయారు. సింగేపల్లి పొలాల్లో పడ్డ దొంగలను అధికారులు వెంటనే గుర్తించి పట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**రాయదుర్గం, జూన్ 29, ప్రభాతవార్త:** కణేకల్లు మండల పరిధిలోని కళేకుర్తి గ్రామానికి చెందిన దాసరి ధర్మేష్ మృతి చెందడంతో గ్రామ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. వైయస్సార్ బీమా పథకం ద్వారా దహన క్రియలకు ఆర్థిక సహాయం అందించారు. ధర్మేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోయ మారెన్న, వైసీపీ నాయకుడు బోయ వన్నూర్ స్వామి పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీదు జరుపుకున్న ముస్లిం సోదరులు



ఈద్గామైదానంలో నమాజు నిర్వహిస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్, జూన్ 29 ప్రభాతవార్త** : మండల పరిధిలోని బొమ్మనహాళ్, ఉంతకల్లు, నేమకల్లు, చంద్రగిరి, ఉద్దేహాళ్, శ్రీధరఘట్ట, గోనేహాల్, కల్లుహోళ్ల, గోవిందవాడ, తారకాపురం, దర్గాహొన్నూరు, ఏలంజి, గ్రామాలలో ముస్లిం సోదరులు గురువారం బక్రీదు పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ.. ఉదయం 7 గంటలకే ఆయా గ్రామల వద్దకు ముస్లిం సోదరులు చేరి అల్లాహుఅక్బర్ అనే నినాదం చేస్తూ మసీదు నుంచి ఈద్గా మైదానం వరకు కాలి నడకన వెళ్లినట్లు ముస్లిం మతపెద్దలు తెలిపారు. ఈద్గామైదానంలో నమాజునిర్వహించుకుని హాజరత్‌లు మాట్లాడుతూ.. ప్రతిముస్లింసోదరుడు శాంతి, సహనం, త్యాగం బక్రీదు పండుగ బోధిస్తుందన్నారు. అనంతరం చిన్నాపెద్దముస్లిం సోదరులందరూ ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



ప్రత్యేక ప్రార్థనలకు బయలుదేరిన ముస్లింసోదరులు

**లేపాక్షి, జూన్ 29 ప్రభాతవార్త** : మండల కేంద్రం లేపాక్షితో పాటు సిరివరం, వైదుగోళం, తిలక్‌నగర్, సలామత్‌నగర్, పులమతి, తదితర గ్రామాల్లో ముస్లింసోదరులు గురువారం బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లేపాక్షి ప్రధాన మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు అనంతరం దర్గా వరకు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో ఊరేగింపుగా వెళ్లారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు అనంతరం తమ పెద్దలు మాట్లాడుతూ ముస్లింసోదరులు అన్ని మతాలు, కులాల వారితో సోదర భావంతో మెలగాలన్నారు. ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించాలని ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముస్లింసోదరులు పాల్గొన్నారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో దుర్గాదేవి

**లేపాక్షి, జూన్ 29 ప్రభాతవార్త** : లేపాక్షి వీరభద్రస్వామి ఆలయంలో తొలిఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాసులు దుర్గాదేవి, వీరభద్రస్వామి, పాపనాశేశ్వరుడు, రఘునాథస్వాములకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. మందలాది మంది భక్తుల నడుమ విశేష పూజలు నిర్వహించారు.

## తాగునీటి సమస్యతో రోడ్డెక్కిన జనం



రోడ్డుపై బైఠాయించిన జనం

**రాయదుర్గం, జూన్ 29, ప్రభాతవార్త:** పట్టణంలోని తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంబేద్కర్ కాలనీ వాసులు రోడ్డుపైన బయట నుంచి నిరసన తెలిపారు. గత 15 రోజులుగా ఈ కాలనీ యందు 1, 2 క్రాస్ రోడ్డుల యందు తీవ్రమైన తాగునీటి సమస్యలు ఎదురయ్యాయని మున్సిపల్ అధికారులకు సమస్య తెలిపినప్పటికి పట్టించుకోలేదని ప్రజలు ఆవేధన వ్యక్తం చేశారు. గుక్కెడు నీళ్ల లేక చాలా ఇబ్బంది ఎదుర్కోంటున్నామని ప్రజలు వాపోయారు. ఎన్నికల్లో ఓట్ల కోసం మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికార ప్రజా ప్రతినిధులు కూడా పట్టించుకోలేదని ప్రజలు విమర్శలు చేశారు. మున్సిపల్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ట్యాంకర్ల ద్వారానైనా తాగునీటిని సరఫరా చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు.

## ఓ షాపులో చోరీ నగదు అపహరణ



షాపులో చోరీ జరిగిన దృశ్యం

**కంబదూరు, జూన్ 29, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని నూతన ఎస్‌బిఐ బ్యాంక్ సమీపంలోని ఓ షాపులో బుధవారం అర్థరాత్రి గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు. పూర్తి వివరాల్లోకి వెళితే అంజనేయ స్వామి ఆలయం ప్రక్కన ఉన్న మహబూబ్ కమ్యూనికేషన్ కస్టమర్ సర్వీస్ సెంటర్‌లోకి గత రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరబడి తాళలను పగలగొట్టి 53 వేల రూపయల నగదును అపహరించినట్లు షాప్ యజమాని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం తిరిగి షాపును తెరవడానికి వేళ్లగా తాళాలు లేకపోవడంతో షాపులోకి వెళ్లి క్యాష్ బాక్స్ చూడగా లెకపోవడంతో నగదు చోరీ అయినట్లు గుర్తించామన్నారు. దీంతో షాపు యజమానీ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా ఎస్ఐ రాజేష్ షాపును పరిశీలించి దుండగులను పట్టుకుంటామన్నారు. అయితే చోరికి పాల్పడుతున్న దుండగులపై పోలీసులు నిఘా పెట్టకపోవడంతోనే కంబదూరులో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. సీసీ కేమారాలు ఉన్నప్పటికి అవి దిష్టి బోమ్మల్ల దర్శనం ఇస్తున్నాయే తప్ప పనిచేయడం లేదని దుకాణదారులు అంటున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి సీసీ కెమరాలు పని చేసే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆర్థికసాయం అందజేత

**విడపనకల్లు, జూన్ 29 ప్రభాతవార్త**



ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

మండలంలోని పొలికి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు బోయ ఈశ్వర్ గత రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. వైసిపి నాయకులు గురువారం బోయ ఈశ్వర్ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. పార్టీ కోసం ఈశ్వర్ ఎంతో కృషి చేశారని వైసిపి నాయకులు కొనియాడారు. ఈశ్వర్‌కు నలుగురు ఆడపిల్లలు కావడంతో వారిలో పెద్దమ్మాయికి పెళ్లి కుదరడంతో పార్టీ కోసం పనిచేసిన ఈశ్వర్ కుటుంబానికి సహాయం చేయాలని సహృదయంతో నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి, జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్‌రెడ్డిలు పెళ్లి కోసం లక్ష రూపాయలు అందచేసి ఆదుకున్నారని గాజుల చిన్న వెంకటేషులు అన్నారు. తమ కుటుంబానికి అండగా వున్నందుకు విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రణయ్‌రెడ్డిలకు ఈశ్వర్ సతీమణి జ్యోతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బోయ దేవేంద్ర, మాధవరెడ్డి, నాగిరెడ్డి, వరదరెడ్డి, పెద్దవెంకటేషులు, ఎ.స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగ స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ కాపు



ప్రత్యేక అలంకరణలో పాండురంగ స్వామి



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**రాయదుర్గం, జూన్ 29, ప్రభాతవార్త:** రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆశాడ శుద్ధి ఏకాదశి సందర్భంగా స్వామిని దర్శించుకున్నారు. పట్టణంలోని పాండు రంగ స్వామి దేవాలయంలో ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికి స్వామి కృపా కటాక్షాలు సిద్ధించి ఆనందంగా, సంతోషంగా జీవించాలని కోరుకున్నారు. ముఖ్యంగా రైతులు సాగు చేసే పంటలకు సకాలంలో వర్షాలు కురిసి అధిక దిదుబడులు సాధించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గౌని ఉపేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, వార్డు కౌన్సిలర్లు గోవిందరాజులు, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గొర్రెలు మృతి



విద్యాత్ తీగలు తగిలి మృతి చెందిన దృశ్యం

**కంబదూరు, జూన్ 29, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌తో రెండు గొర్రె పోతులు మృతి చెందిన సంఘటన గురువారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కరెజప్ప హనుమంత రాయుడుకి చెందిన గొర్రె పోతులు బాలికల వసతి గృహం సమీపంలో మేత మేస్తుండగా నేలపై ఉన్న విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాయి. దీంతో 20 వేల రూపాయల వరకు తనకు నష్టం వాటిల్లిందని బాధిత గొర్రెల కాపరి ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు న్యాయం చేయాలని కోరారు.

## పాండురంగస్వామి అలంకరణలో శ్రీవేంకటరమణస్వామి



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

**హిందూపురం టౌన్, జూన్ 29 ప్రభాతవార్త** : పట్టణంలోని పేటా వేంకటరమణస్వామి ఆలయంలో సా్వమివారు గురువారం తొలిఏకాదశిని పురస్కరించుకుని పాండురంగస్వామి ఆలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేక పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## వైభవంగా బ్రహ్మరథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

**హిందూపురం టౌన్, జూన్ 29 ప్రభాతవార్త** : హిందూపురం మున్సిపాలిటీ ముద్దిరెడ్డిపల్లిలో వెలసిన శ్రీరుక్మిణీ పాండురంగస్వామి బ్రహ్మరథోత్సవం గురువారం వైభవంగా జరిగింది. స్వామివారి బ్రహ్మరథోత్సవంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని తేరు లాగారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి రథంపై కొలువుదీర్చి రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ ప్రమోద్ కుమార్, చైర్‌పర్సన్ ఇంద్రజ, తదితరులు రథోత్సవంలో పాల్గొన్నారు.

## పూజల్లో పాల్గొన్న నాయకులు



వేణురెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**హిందూపురం, జూన్ 29 ప్రభాత వార్త** : పరిగి మండలం బాలిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం జరిగిన శ్రీలక్ష్మీనరసింహా స్వామి ఉట్లపరుస కార్యక్రమంలో హిందూపురం వైకాపా నాయకులు పెద్దగుడ్డంపల్లి వేణు, చిలమత్తూరు ఎంపిపి పురుషోత్తంరెడ్డి, తదితరులు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వేణురెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి సన్నిధిలో ఉచిత మెడికల్‌క్యాంప్

**శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), జూన్ 29, ప్రభాతవార్త**




ప్రశాంతి నిలయంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ దృశ్యం

భగవాన్ సత్యసాయి బాబా సన్నిధి ప్రశాంతి నిల యంలో శ్రీసత్య సాయి గ్లోబల్ కౌన్సిల్ ఆధ్వ ర్యంలో నార్ బ్లాక్-1 నందు జాతీయ, అంతర్జాతీయ శ్రీసత్యసాయి సేవా సంస్థల నుంచి డాక్టర్లు ఉచిత మెడికల్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నారు. స్త్రీ సంబంధిత వ్యాధులు, చర్మసంబంధ, షుగర్, బిపి, చెవి, ముక్కు, గొంతు సమస్య ఉన్న వారు, ఎముకలకు సంబందించిన సమస్యలు ఉనవారు, చిన్నపిల్లలకు, పెద్దలకు కిడ్నీ, గుండె సంబంధిత రోగులకు ఈ క్యాంప్ నందు ఉచితంగా చూడడంజరుగుతుంది. మందులు కూడా ఉచితంగా ఇవ్వడానికి ఒకప్రత్యేక పార్మసి కూడా ఈ క్యాంప్ నందు కలదు. మెడిసిన్ సంబంధించిన వ్యాధులకే కాకుండా మానసిక రోగులకు అనుభవజ్ఞులైన సైక్రియాట్రిస్ట్‌లు కూడా ఈ క్యాంప్‌లో ఉన్నారని నిర్వాహకులు తెలియజేశారు. కావున పుట్టపర్తి పరిసర గ్రామాల ప్రజలు ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## నేడు మున్సిపల్ అత్యవసరసమావేశం

**పుట్టపర్తిటౌన్, జూన్ 29, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ అత్యవసర సర్వసభ్య సమావేశంను శుక్రవారం ఉదయం 11:30 గంటలకు నిర్వహిస్తున్నట్లు కమీషనర్ మధుసూధన్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ చైర్మన్ అధ్యక్షతన జరిగే ఈ అత్యవసర సమావేశానికి కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

03ATP29_03ATP29.qxd 29-06-2023 PM 11:12 Page 1



## ఇన్‌స్పైర్ మనక్ అవార్డ్సుకు నామినేషన్లు పంపించండి

అనంతపురం న్యూటౌన్, జూన్ 29 ప్రభాతవార్త

2023-24 విద్యా సంవత్సరంనకు సంబంధించిన ఇన్స్పైర్ మనక్ అవార్డ్స్ నామినేషన్స్ ప్రక్రియ ప్రారంభమైందని, అనంతపురం, సత్యసాయి జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి పాఠశాల నుంచి నామినేషన్ పంపాలని, అనంతపురంజిల్లా విద్యాశాఖ అధికారి కె.సాయిరామ్ గురువారం ఒక ప్రకటనలో ఆదేశించారు. ఈ ఇన్స్పైర్ నామినేషన్ల ప్రక్రియపై ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాధికారులు వారి పరిధిలో తగు పర్యవేక్షణ చేయాలని, ఎలాంటి అలసత్వాన్ని తావ్వికు ఒడా ఇ-ఎంఐఎస్ పోర్టల్ ద్వారా ఇన్‌స్పైర్ నామినేషన్లచేయాలని, జులై 31లో పువిధిగా అన్ని ప్రభుత్వ యాజమాన్యాలు ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాల నుంచి నామినేషన్ల పంపాలని కోరారు. విద్యార్థులలో శాస్త్రీయ వైఖరులను పెంచే ఇలాంటి పథకాల అమలుపై ప్రధానోపాధ్యాయులు తగు శ్రద్ధ వహించాలని తెలియజేశారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ ఇన్‌స్పైర్‌అవార్డ్సు. డిఎస్‌టి. జిఓవిటి.ఇన్ వెబ్‌అడ్రస్ నుంచి అధీకృత యూజర్‌గా లాగిన్ అయి, ఉన్నత పాఠశాల నుంచి 5 నామినేషన్లు ప్రాథమికోన్నత పాఠశాల నుంచి 2 నామినేషన్స్ పంపాలని, శాస్త్ర సాంకేతిక రంగాలపై విద్యార్థులకు ఆసక్తి పెంపొందించే విధంగా, సృజనాత్మక, నూతన పర్యవరణ హిత ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి



గోవింద నామ స్మరణల మధ్య స్వామి వారి ప్రాకారోత్సం.

పామిడి, జూన్ 29 ప్రభాతవార్త

శ్రీ అనంత గజ గరుడ లక్ష్మి నారా యణస్వామి దేవాల యం నందు గురువారం తొలి ఏకాదశి ని ఘనం గా నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలం కరించిన అర్చకు లు విశ్వనాథశ ర్మ అభిషే కాలు పూజలను చేపట్టారు. భక్తాదులు విష్ణు సహస్ర నామపారాయణం పఠి స్తూ భజనలు చేశారు. శ్రీదేవి భూ దేవి సహిత లక్ష్మీనారాయణ స్వామి ప్రాకారోత్సవం గోవింద నామ స్మరణల మధ్య జరిగింది. తొలి ఏకాదశిని శయన ఏకాదశిగా పిలుస్తారని మహావిష్ణువు పాల కడలిపై పవళించిన రోజు కావటం ఒక విశిష్టత. పూర్వం సంవత్సరాన్ని తొలి ఏకాదశిన ప్రారంభిం చేవారని ఆలయ అర్చకులు విశ్వనాథశర్మ తెలిపారు. తొలి ఏకాదశిని పురష్కరించుకుని పెద్దఎత్తున దేవా లయానికి చేరుకున్న భక్తులు పూజలు చేపట్టి స్వాముల వారి కృఫకు పాత్రు లవుతూ తీర్థప్రసాదాలను స్వీకరిం చారు. ఆలయ ధర్మకర్త సాయిప్రకాష్, విద్యుత్‌శాఖ ఏడి రవిచంద్ర, ఏఈ ఓలు మధుసూదన్, శ్రీకుమార్, ఆలయాల సామాజిక కార్యకర్తల కే.నారాయణమూర్తి, మాజీ ఎంపీటీసీ సభ్యులు బొల్లు శ్రీనివాసరెడ్డి, ఆర్యవైశ్య సంఘం అద్యక్షులు ఉపేంద్ర, సభ్యులు రాజేశ్వరీ, శాంతారామ్, భకాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్



ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలను చేస్తున్న ముస్లిం సోదరులు.

పామిడి, జూన్ 29 ప్రభాతవార్త

ముస్లిం సాంప్రదాయాల్లో వారి త్యాగ శీలతకు ప్రతీకగా నిలచి ప్రతిమనిషి సహజ గుణా న్ని భోదిస్తున్న అత్యంత విశిష్ట మైన ఈదుల్ అజ్‌హా (బక్రీద్) పండుగను గురువారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకు న్నారు. ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు పవిత్రంగా ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. దేవుని కోసం అనన్య సామాన్యమైన త్యా గనిరతి బక్రీద్ పర్వదినం ప్రతీకగా కనబడుతుందని అందువల్ల ప్రతి మనిషి తమకు ఉన్నంతలో మరొకరికి సహాయపడినప్పుడే పుణ్యఫలం లభిస్తుందని మతపెద్దలు సందేశాన్ని ఇచ్చారు. కుల, మత ద్వేషాలకు వెళ్ళకుండా ఎల్లప్పుడు సోదర భావంతో కలిసి మెలసి జీవించాలని ఆకాంక్షించారు. ప్రతిఒ క్కరూ సుఖసంతోషాలతో జీవితాన్ని ముందుకు సాగించాలని ఒకరికొకరు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవటంతో ఈద్గా మైదానం కిక్కిరిసింది.

## జెవికె కిట్లు పంపిణీని పర్యవేక్షణ చేయండి

అనంతపురం న్యూటౌన్, జూన్ 29 ప్రభాతవార్త

జిల్లాలో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీకి సంబంధించి క్షేత్రస్థాయిలో మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు తరగతి ఉపాధ్యాయులు పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వందశాతం విద్యార్థులకు కిట్ల పంపిణీ జరగాలి. కట్టి పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఎవరికో జెవికె అందలేదనే సమస్య ఎక్కడా రాకూడదు. ఎక్కడైనా విద్యార్థుల సంఖ్య కన్నా ఎక్కువగా వచ్చిన కోట్లను అడ్మిన్లు పూర్తయ్యే వరకు పాఠశాలల్లో జాగ్రత్తగా భద్ర పరిచి, కొత్తగా చేరే విద్యార్థులకు కూడా అందించాలన్నారు.

## కిటకిటలాడిన శ్రీవారి ఆలయం



క్యూ లైన్‌లో భక్తులు

కదిరి, జూన్ 29 ప్రభాతవార్త

తొలి ఏకాదశి పండుగ సందర్భంగా గురువారం కదిరి పట్టణంలోని శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసిహస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఉదయమే భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమంలోపాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తాదులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలకు మారుపేరు ఏకలవ్యుడు

**- అర్బన్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఏకలవ్యుని జయంతి వేడుకలు - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి**



ఏకలవ్యుడు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

అనంతపురం అర్బన్, జూన్ 29 ప్రభాతవార్త

పట్టుదలతో దేన్నైనా సాధించ వచ్చునని నిరూపించిన వాడు ఏకలవ్యుడని మాజీ శాసనసభ్యు లు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. గురువారం అనం తపురం అర్బన్ పార్టీ కార్యాల యంలో ఏకలవ్యుని జయంతి సందర్భంగా ఆయన చిరతప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లా డుతూ.. మహాభారతంలో ఏకలవ్యుడు గురు భక్తికి నిదర్శనమని, బంకమట్టితో గురువు విగ్రహాన్ని ప్రతిష్టించి విలువిద్యను నేర్చుకున్నాడని, పట్టుదలతో దేన్నైనా సాధించడాన్ని ఏకలవ్య శిష్యత్వం అంటారన్నారు. నేటి నాయకులలో పట్టుదలతో దేన్నైనా సాధించ వచ్చనే దృఢ సంకల్పం ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ గంగప్ప, ఆదినారాయణ, దేవళ్ల మురళీ, ఎస్టీ సెల్ నగర అధ్యక్షులు మనోహర్, కూచిహరి, సంఘ తేజశ్విని, శివబాల, మణెమ్మ, వెంకటేష్, పావురాల శేఖర్, పూల బాషా, గోపాల్‌గౌడ్, గుర్రం నాగభూషణం, చిరోల్ల రామాంజినేయులు, సున్నం శ్రీనివాసులు, రఫి తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ ఆర్మీచీఫ్‌పై హత్యాయత్నం యూపీ ప్రభుత్వం పనే

**- ఆజాద్‌కు హానిజరిగేతే బిజెపి పతనమే : సాకే హరి**



మాట్లాడుతున్న సాకే హరి తదితరులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 29 ప్రభాతవార్త

సామాజిక కార్యకర్త భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ రావణ్‌కు హాని జరిగితే యూపి బిజెపికి పతనం తప్పదని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి హెచ్చరించారు. భీమ్ ఆర్మీ చీఫ్ ఆజాద్‌పై యూపిలో జరిగిన హత్య యత్నం ఖండిస్తూ శుక్రవారం నగరంఓలని జేఏసి కార్యాలయంలో సాకే హరి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. యువ నాయకుడు భీమ్ ఆర్మీ ఏర్పాటు చేసి ఎస్సీ, ఎస్టీలను చైతన్య పర్చడమే కాక మనువాదుల పాలనకు వ్యతిరేకంగా వీరో చితంగా పోరాడుతున్న ఆజాద్ రావణ్‌పై యూపీలోని సహరాన్ పూర్‌లో దుండగులు తుపాకులతో కాల్చి చంపాలని ప్రయత్నం చేశారు. ఓ కార్యక్ర మంలో పాల్గొని కారులో వెళ్తున్న ఆయనపై హ్యానా రిజిస్ట్రేషన్ నెంబర్‌గల వ ఆహనంలో వచ్చిన ఆగంతకులు తూటాల గుపించారని తెలిపారు. ఇది ఓ పథకం ప్రకారం జరిగిందన్నారు. దీనికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్‌దే అన్నారు. ఈ సమావేశంలో జై భీమ్ సేన్ తరిమెల రామాంజి నేయులు, జేఏసీ నాయకులు రేకల కుంట రామాంజినేయులు, చెన్న కేశవ, రామకృష్ణ, ప్రతాప్, పసలూరు లక్ష్మయ్య, రామసాగరం నారాయణస్వామి, నాగభూషణ, మల్లయ్య పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఘనంగా బక్రీద్ వేడుకలు



సర్దానప్ప దర్గా వద్ద ప్రార్థనలు చేస్తూన్న ముస్లిం సోదరులు

ఆత్మకూరు, జూన్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముట్టాల, ఆత్మకూరులో ఈద్గా మైదానంలో గురువారం బక్రీద్ పండగను ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నా రు. ముస్లీం సోదరులు అందురు కలసి వెళ్లి సమూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుర్బానీ గొప్పతనం గురించి ము స్లీం సోదరులు తెలిపారు ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉం డాలని అల్లాకు వేడుకోని దువా చేశారు. ఈద్గా మైదానంలో మండల ంలోని ముస్లీంలు భారీ సంఖ్యలో పాల్గొని బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పలువురు ముస్లిం సోదరుకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## అపద్దాలు.. పరదాల ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి



అంకె ఈశ్వరయ్య

అనంతపురం అర్బన్, జూన్ 29 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉన్న జగ న్‌రెడ్డి నీళ్లు తాగినంత తేలిగ్గా అపద్దాలు చెప్ప డం, వ్యక్తిగత దూషణలు చేయడం మానుకో వాలని జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంకె ఈశ్వరయ్య హితవు పలికారు. గురువారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.. అమ్మ ఒడి నిధులు విడుదల సభలో విద్యార్థుల ముందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత, అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. పవన్‌కళ్యాణ్ పెళ్లిళ్లపై వ్యా ఖ్యలు చేసే ముందు తమ కుటుంబ సభ్యుల పెళ్లిళ్ల గురించి రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తే బాగుంటుందని కోరారు. ఊరికో హామీ, వీధికో అపద్దపు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అపద్దాలు మాట్లాడుతూ.. వ్యక్తిగత దూషణలు చేస్తూ పాలన చేస్తున్నారని మండి పడ్డారు. పరదాల చాటున ప్రజల ముందుకు వస్తున్న జగన్‌రెడ్డి జనసేన అధ్యక్షుని పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు అంకె ఈశ్వరయ్య కోరారు.

# క్రమశిక్షణ, అంకితభావంతో విధులు చేపట్టాలి

**( మొదటి పేజీ తరువాయి )** ద్వారా ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చేయాలన్నారు. సైబర్ నేరాల కట్టడికి పోలీసు శాఖ కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యంగా లోన్ యాప్‌లతో ప్రజలు మోసపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఆ కేసుకు సంబంధించిన వివరాలను వివరించారు. మహిళల రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం, పోలీసు శాఖలు కృషి చేస్తున్నాయని, మహిళల రక్షణ కవచంగా దిశ యాప్ పని చేస్తోందని అన్నారు. నేరాలు జరగకుండా ప్రివెన్స్‌న్, డిటెక్స్‌ల కోసం అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, చట్టాలను ఉపయోగించి నేరాలు తగ్గేందుకు కృషి జరుగుతోందని అన్నారు. రాష్ట్రంలో రౌడీ కార్యకలాపాలు, ఆగడాలను నియంత్రించామని, రాష్ట్ర వ్యాప్తంగా 122 కీలక కేసులను గుర్తించామని అన్నారు. ఆ కేసుల సత్వర చర్యల కోసం యూనిట్ పోలీసు అధికారులకు అప్పగించామని అన్నారు. ఈ కేసుల్లో చర్యలు చేపట్టి తొందరగా ఛార్జిషీటు వేశారని అన్నారు. తద్వారా న్యాయ విచారణ జరిగి నిందితులకు శిక్షలు పడటం వల్ల మళ్లి నేరాలు చేయాలంటే భయ పడేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. గంజాయి, తదితర మాదక ద్రవ్యాల నియంత్రణలపై ఉక్కుపాదం మోపామని అన్నారు. టెక్నాలజీలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో గౌరవ ఐజిపి (శిక్షణ) పి.వెంకట్రామిరెడ్డి, పిటిసి అనంతపురం వైస్ ప్రిన్సిపాల్ గీతాదేవి, జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా సహజ వనరుల దోపిడీ

**( మొదటి పేజీ తరువాయి )** నిర్వహించారు. రాత్రి కణేకల్లులోనే బస చేసిన టీడీపీ నాయకులు గురువారం రచ్చుమర్రి ఇసుక రీచ్‌ను ఆకస్మికంగా సందర్శిం చారు. నిబంధనలకు విరుద్ధంగా అక్కడ జరుగుతున్న ఇసుక దోపిడీని పరిశీలించి స్థానిక రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ వైసీపీ నాయకులకు కోట్లు కుమ్మరించే ప్రధాన ఆదాయ వనరుగా ల్యాండ్, శాండ్ మారిపోయాయన్నారు. వేదవతి మరియు హాగరి నది నుంచి అనుమతికి మించి తవ్వకాలు జరుపుతున్నార న్నారు.

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు విరుద్ధంగా హిటాచి యంత్రాలతో రాత్రింబవళ్లు వేల టన్నుల ఇసుకను తరలి స్తున్నార న్నారు. వైసీపీ నాయకుల గుత్తాధిపత్యం కింద ఇసుక రిచ్‌లు నడుస్తు న్నాయన్నారు. గడయిన నాలుగేళ్లలో ఎమ్మెల్యే కాపు రామయంద్రారెడ్డి అక్రమ ఇసుక దందాలో దాదాపు రూ.40 కోట్ల వరకు దోచుకున్నా డన్నారు. రచ్చుమర్రి ఇసుక రీచ్ నుండి ఎమ్మెల్యేకు పెద్ద మొత్తంలో మాముళ్లు వెళుతు న్నాయన్నారు. ఇసుక రీచ్‌లో పెద్ద ఉత్తున అక్రమాలు జరుగుతుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆనయ ప్రశ్నించారు. కాపు రామచంద్రారెడ్డి లాంటి ఇసుకాసురుల ఆగడాలను కట్టడి చేయడానికి ఉన్నతా ధికారులు చర్యలు తీసుకోవాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థ సారథి మాట్లాడుతూ నిబంధనలను తుంగలో తోక్కి యథేచ్ఛగా ఆసుకను తరస్తుంటే అధికార యంత్రాంగం ఏమిచేస్తోందని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి మాట్లాడుతూ రాయదుర్గం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యేలు ఇసుకను కర్ణాట కకు తరలించడంలో ఆరితేరిపోయారన్నారు. అయినా యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడం దురదృష్ణకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు లాలేప్ప, హనుమంతరెడ్డి, రాష్ట్ర వాల్మికి సాధికారిత సభ్యుడు సుదర్శన్, మాజీ మార్కె యార్డ్ వైస్‌చైర్మన్ వన్నారెడ్డి, రమేష్, ఆది, ఎంపిటిసి మల్లికార్జున, మండల తెలుగు యువత అధ్యక్షుడు బాయినేని నవీన్, నాగరాజు, మాల్యం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలొస్తున్నాయ్.. సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ముంచుకొస్తోంది..?

**( మొదటి పేజీ తరువాయి )** మార్లు అవసరాన్ని బట్టి గ్యాంగ్‌వర్క్ ఏర్పాటు చేసి పూడికను తొలగిం చేవారు. అయితే పాలక వర్గం ఏర్పాడిన తర్వాత ఆయా డివిజన్లలోని కార్పొరే టర్లు వారికి శక్తిసా మర్థ్యాలను బట్టి ప్రజలకు మంచిచేయాలనే దృక్పథం వున్నవాళ్లు గ్యాంగ్‌వ ర్కలు పెట్టుకుని కొంతమేర పారిశుద్ధ్యం చేయించుకుం టున్నారు. కొందరు ఏమిచేయలేని దుస్థితిలో కార్పొరేటర్లు, సమావేశాల్లో ఉన్నతాధి కారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి తమ అసహనాన్ని వెళ్లబుచ్చు కోవడం తప్పా ఏమిచేయలేని నిస్సా హాయ స్థితిలో వున్నారని చెప్పవచ్చు. ఏది ఏమైన ప్పటికీ వర్షాకాలం ప్రారంభమౌతున్న తరుణంలో నగరంలోని మురికికాల్వల్లో మురికినీరు సజావుగా ప్రవహించకుంటే సీజనల్ వ్యాధుల భారీన ప్రజలుపడే ప్రమాదం ఎంతైనా వుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారయం త్రాంగం సమన్వయంతో సంపూర్ణ పారిశుధ్య నిర్వహణకు ప్రణాళిక రూపొందించుకుని మురికికాల్వల్లో పూడిక తీయించాల్సిన అవసరం ఎంతైనావుందని నగరప్రజలు కోరుతున్నారు.

## జగన్‌రెడ్డి క్రైస్తవులపై దాడి కనిపించదా..

**- మణిపూర్‌లో క్రైస్తవులకోసం కేంద్రానికి లేఖ రాయి**



నిరసన తెలియజేస్తున్న టిడిపి క్రిస్టియన్ సెల్ నాయకులు



మాట్లాడుతున్న ఈటె స్వామిదాస్

అనంతపురం అర్బన్, జూన్ 29 ప్రభాతవార్త

జగన్‌రెడ్డి క్రైస్తవులపై దాడి మీకు కనిపించదా అని టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ.. తాను క్రిస్టియన్‌అని ఎలక్షన్‌లో ఓట్ల కోసం ప్రచారం చేసి ఓట్లు దండుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మణిపూర్‌లో జరుగుతున్నది కనిపించడం లేదా అని తెలుగుదేశం క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామిదాస్ విమర్శించారు. మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న హింసను ఆపాలని కర్నూలు కలెక్టర్ ఆఫీస్ వద్ద క్రిస్టియన్ జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక పాస్టర్స్, క్రిస్టియన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ బాబురాజు, రాష్ట్ర కార్యదర్శి ఆదాములు పాల్గొన్నారు.

## డ్రైనేజి సమస్యకు ఫుల్‌స్టాఫ్



డ్రైనేజి పనులు చేపడుతున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జూన్ 29 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పోలీసుస్టేషన్ సమీపంలో నెలకొన్న డ్రైనేజి సమస్యను శరవేగంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరిష్కరిస్తున్నారు. డ్రైనేజి సమస్యతో తాడిపత్రి పట్టణ ప్రజలు కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డ్రైనేజి సమస్య గురించి ప్రజలు తెలపడంతో వెంటనే స్పందించి ప్రైవేటు కాంట్రాక్టర్‌ను పిలిపించి ఈ సమస్యను కొలిక్కి తెచ్చారు. తాడిపత్రి ప్రజలు ఇబ్బంది పడినా నేను పడినట్లేనని భావించి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సొంత ఖర్చుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. తాగునీటి సమస్య గానీ, డ్రైనేజీ సమస్య గానీ, ప్రభుత్వ ఫలాలు అందకపోయినా గానీ తమ దృష్టికి తేవాలని వెంటనే స ్పందించి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో ప్రజల దగ్గరికే పరిపాలన దిశగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన తెలియచేశారు.

## ఘనంగా ఏకలవ్యుని జయంతి వేడుకలు



ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

నార్పల రూరల్, జూన్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని క్రాసిం గ్‌లో ఏకలవ్యుని జయంతి వేడు కలను గురువారం ఎరుకుల సం ఘం నాయకులు, ఏపి ఎంఆర్ పిఎస్ నాయకులు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భం గా ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనం తరం ఎరుకుల సంఘం నాయకుడు నల్లబో తుల మోహన్ ఆనాధాశ్ర మం లోని 40 మంది పిల్లలకు అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లాల అధ్య క్షులు మీనుగ రామాంజి నేయులు, ఎంఆర్‌పిఎస్ రంగాపురం పుల్లప్ప, హను మంతు, తుంపెర రామకృష్ణ, మేకల రాజు, రాజశేఖర్, నడుందొడ్డి నారాయణ, సుకుమార్, రవి, ఆనంద్, ముత్తు, తదితరులు పాల్గొన్నారు.

## గణితశాస్త్ర విభాగం నందు అంతర్జాతీయ సదస్సు



సదస్సులో పాలొగన్న దృశ్యం

ఎస్కేయూ, జూన్ 29, ప్రభా తవార్త: శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నందు గణితశాస్త్ర విభాగంలో మూడు రోజుల పాటు అంత ర్జాతీయ సదస్సును "ఇన్నోవే షన్స్ అం డ్ డెవలప్మెంట్స్ ఇన్ మ్యాథమె టికల్ సైన్స్ అండ్ టెక్నాలజీ" అనే అంశంపైన 28వ తేది నుండి 30వ తేది వరకు నిర్వహించనున్నారు. రెండవ రోజు సదస్సుకు అతి థులుగా పాల్గొన్న విశ్రాంత ఆచార్య ప్రసాద్ రావు, కెఎల్‌ఎన్ గారు, సుదర్ణ మరియు సైన్స్ సిటీ ఆఫ్ ఏపీ సీఈఓ కె.జయరామిరెడ్డి గారలను సత్కరించారు. సతస్సులో పలు విశ్వవిద్యాలయాలకు చెందిన ఆచార్యులు, అధ్యాపకులు గణితశాస్రంలోని వివిధ ఆవిష్కరణలు, పరిశోధనలను గూర్చి వివరించారు. ఈ సదస్సులో పలు విశ్వ విద్యాలయాలకు చెందిన ఆధ్యాపకులు, పరశోధక విద్యార్థులు మరాయు ఎస్కేయూ పూర్వవిద్యార్థులు పాల్గొని పరశోధనా పత్రాలను సమర్పించారని కన్వీనర్ ఆచార్య జి.శోభలత తెలిపారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం



గోరంట్లవారిపల్లిలో శ్రీవెంకటేశ్వరస్వామివారిని ఊరేగిస్తున్న గ్రామస్తులు

నల్లచెరువు, జూన్ 29, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గోరంట్లవారిపల్లి, దామవాండ్లపల్లి గ్రామాలలో గురువారం గోరంట్లవారిపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ఉన్న శ్రీదేవి భూదేవి సమేతంగా వెంకటేశ్వరస్వామి మూలవిరాట్ విగ్రహాలకు వేద పండితులచే గ్రామ ప్రజలు గ్రామ శివారలలో ఉన్న బావుల నుండి కుండలతో నీళ్లు తీసుకొచ్చి స్వామివారి గర్భగుడిలో ఉన్న విగ్రహాలకు తొలుత గంగాభిషేకాలు, గంధం, కుంకుమ ప్రత్యేక పుష్పాలతో అలంకరించి అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శనమిచ్చారు. గోరంట్లవారి పల్లిలో మూడు రోజుల పాటు వెంకటేశ్వరస్వామి విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగించి అత్యంత వైభవంగా నిర్వహిస్తారని గ్రామ ప్రజలు తెలిపారు.

గ్రామస్తులు మాట్లాడుతూ పూర్వము బావుల నుండి కుండలల లో నీరు తెచ్చి ఆ నీరు స్వామివారికి సమర్పిస్తారని, ఆ కుండలో నీళ్లు పొంగడం జరుగుతుందని దీనిని భక్తులు విశేషంగా నమ్ముతారు. శ్రీవెంకటేశ్వరస్వామి తొలి ఏకాదశి సందర్భంగా గ్రామంలో ఉన్నటువ ంటి గ్రామ ప్రజలు అందరూ భక్తిశ్రద్దలతో అతి ముఖ్యమైన పండుగని, ప్రతి ఒక్కరూ స్వామివారి సేవలో పాలుపంచుకుంటారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

04ATP29_04ATP29.qxd 29-06-2023 PM 10:56 Page 1



# ప్రాణాన్నికాపాడేది రక్తదానం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జూన్ 29 ప్రభాతవార్త

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తుల ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం దోహదపడుతుందని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బక్రీదు పండుగను పురస్కరించుకుని నగరంలోని ఈద్గా మైదానం వద్ద స్వర్గీయ కెఎం నజీర్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్యాగం, సహనం, బక్రీదు పండుగ ఇచ్చే సందేశమన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీదు పండుగను జరుపుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని బక్రీదు పర్వదినం సందేశమన్నారు. అలాంటి పర్వదినాన తమ ఆత్మీయ మిత్రుడు నజీర్ జ్ఞాపకార్థం గత కొన్నేళ్లుగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలను ఎమ్మెల్యే అనంత వెంకటరామి రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, మార్కెట్‌యార్డు చైర్మన్ ఎకెఎస్ ఫయాజ్, వైకాపా మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, వక్ఫ్ బోర్డు జిల్లా అధ్యక్షులు కాగజ్ఘర్ రిజ్వాన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గౌస్‌బేగ్, కార్పోరేటర్ లీలావతి, కోఆప్షన్ సభ్యులు షంషుద్దీన్‌లతోపాటు పలువురు మైనార్టీ నేతలు పాల్గొన్నారు.



రక్తదాతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే అనంత

# జగనన్న సురక్ష పేదలందరికీ రక్ష

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం - బస్సు యాత్ర కాదు.. తుస్సు యాత్ర - నాయకులకే భవిష్యత్తు గ్యారెంటీ లేదు.. ప్రజలకు ఏమి గ్యారెంటీ ఇస్తారు - మినీ మేనిఫెస్టో పేరుతో కపట హామీలు - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

పెనుకొండ, జూన్ 29 ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినజగనన్న సురక్ష కార్యక్రమం పేదలందరికీ రక్ష అని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. గురు వారం ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇప్పటికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎదురైన సమస్యలకు పరిష్కారం చూపామని, ఇంకా ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారం కోసం జగనన్న సురక్ష కార్యక్రమం చేపడుతున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని స్పష్టం చేశారు. నూటికి నూరు శాతం సంతృప్తిస్థాయిలో పారదర్శ కంగా సంక్షేమ ఫలాలు అందాలన్నదే మన ప్రభుత్వ లక్ష్యమన్నారు. నెల రోజుల పాటు చేపట్టనున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా జనన. మరణ, వివాహ, కుల, ఆదాయం వంటి వివిధ రకాలైన 11 సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని, ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలన్నారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి సేవలు ఎక్కడా అందించలేదని, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సారథ్యంలో ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజల కోసం ప్రభుత్వం ఇంతలా ఆలోచిస్తుంటే ప్రతిపక్షపార్టీ నాయకులు మాత్రం ఎక్కడ జగన్‌మో హన్‌రెడ్డికి మంచి పేరు వస్తే తమ రాజకీయ మనుగడ లేకుండా పోతుందోనన్న అక్కసుతో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేయడానికి శ్రీకారంచుట్టారని విమర్శించారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేశా అని చెప్పుకునే చంద్రబాబు పేదల కోసం ఏనాడైనా ఆలోచించాడా..? పేదల కోసం ఏ ఒక్క పథకమైనా ప్రవేశ పెట్టాడా అని ప్రశ్నించారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ప్రజలచెంతకే పథకాలను ఇస్తుంటే, ప్రజలను సోమరిపోతులను చేస్తున్నారన్న మీరు ఏ మొహం పెట్టుకుని ఈ రోజు యాత్రలు చేస్తున్నారని ప్రశ్నించారు. టిడిపి చేపట్టిన భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్ర కాదు తుస్సు యాత్ర అని ఆయన ఎద్దేవా చేశారు. ఆ పార్టీ నాయకులు భవిష్యత్తుపైనే గ్యారెంటీ లేదని ధ్వజమెత్తారు. ఇంకా ప్రజలకు ఏమి గ్యారెంటీ ఇస్తారని చంద్రబాబును ఆయన ప్రశ్నించారు. మినీ మేనిఫెస్టో పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, టిడిపి మోసపూరిత హామీలను ఎవ్వరు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు, మండల పార్టీ కన్వీనర్ నాగలూరు బాబు, పట్టణ కన్వీనర్ బోయ నరసింహులు, వైస్ చైర్మన్ సునీల్ కుమార్, నాయకులు మునిమడుగు శ్రీనివాసులు, రామ్మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కొండలరాయుడు, కౌన్సిలర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# దుర్బుద్ధితో నీలి మిడియా దుష్ప్రచారం - కాలవ ధ్వజం

రాయదుర్గం,జూన్ 29,ప్రభాతవార్త: రాయదుర్గం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి అభిస్తున్న అపూర్వ ప్రజాదరణను ఓర్చుకోలుని నీలి మీడియా విషప్రచారం చేస్తోందని మాజ మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తఆరు.గురువారం ఆయన రాయదుర్గంలో వీడియో విడుదల చేశారు.భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర బుధవారం రాయదుర్గంలోకి ప్రవేశించి నప్పటి నుండి కనేకల్లులో బహిరంగ సభ పూర్తయ్యేంత వరకు విపరీతమైన జనసందోహ: నడుమ సాగిందన్నారు. నియోజకవర్గంలో అడుగు పెట్టిన ప్రతి చోటా ప్రజలు విశేషంగా ఆదరిం చారన్నారు. జగన్మోహన్‌రెడ్డి అవినీతి సొమ్ముఓ స్థాపించిన దొంగ సాక్షి ఛానల్లో టీడీపీ బస్సు యాత్రకు జనాలు రాలేదని ప్రసారం చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.రాయదుర్గంలో వేలాది మంది పాల్గొన్న ఫోటాలను సాక్షాలుగా మీడియాకు విడుదల చేశారు.అలాగే కణేకల్లులో రాత్రి తోమ్మిదైనా వేలాది మంది ఉత్సాహంతో తమ ప్రసంగాలనువిన్నారన్నారు. చంద్రబాబు నాయుడి సమర్థవంతమైన నాయకత్వం ఈ రాష్ట్రానికి ఓ చారిత్రక అవసర మన్న సత్యాన్ని ప్రజలు గ్రహించారన్నారు.గతంలో ప్రతిపక్ష నాయకుడిగా రాయదుర్గానికి వచ్చిన జగన్మోహ న్‌రెడ్డికి ప్రజా స్పందన అభించలేదని గుర్తు చేశారు. టీడీపీ బస్సు యాత్రకు వచ్చిన జనంలో కనీసం పాతిక శాతం కూడా అప్పట్లో జగన్ సభలకు రాలేదన్నారు.తెలుగుదేశం పార్టీకి ప్రజలు,కార్యకర్తలు ఎప్పుడు అండాగా ఉంటారన్నారు. రాయదుర్గం టీడీపీ బస్సు యాత్రలో కార్యకర్తల్లో కసి, పట్టుదల తమకు స్పష్టంగా కనిపించాయ న్నారు.ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీ ఘోరంగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నిరని హెచ్చరించారు.కాపు తనపై పోటీచేస్తే 50 వేల ఓట్లు మెజార్టీతో గెలుస్తానని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.సాక్షి మీడియాఓ దుష్ప్రచారాలను మానుకోని,జర్నలిజం విలువల్ని పాటించడానికి ప్రయత్నించాలన్నారు. ఇందిరా టెలివిజన్ సంస్థలో ఎవరెవరు ఎంత పెట్టుబడులు పెట్టారో, క్విడ్ ప్రో కింద అప్పటి సీఎంగా ఉన్న రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం చేసిన సహాయాలపై సిబిఐ చార్జ్ షీట్లలో తేల్చిచెప్పిందన్నారు. ఇలాంటి దొంగ సాక్షిలో వచ్చిన తప్పుడు వార్తలు ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తా యన్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకోని సక్రమంగా మసుల ుకోకపోతే ప్రజల్లో అబాసు పాలవుతారని కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు.



బస్సు యాత్రలో పాల్గొన్న వీడియోల దృశ్యం

# భక్తి శ్రద్ధలతో బక్రీదు ప్రార్థనలు - మసీదుల వద్ద సందడి

## - ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే నాయకులు

కదిరి, జూన్ 29 ప్రభాతవార్త

.త్యాగానికి ప్రతీక అయిన బక్రీదు పండుగను గురువారం ముస్లిం సోదరు లు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని ఈద్గా మైదానంలో ప్రార్థన లతో కలకలలాడింది. ముస్లిం సోదరులు ఉదయం నూతన వస్త్రాలు ధరించి ఈద్గా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేయడంతో సందడి నెలకొంది. ఈద్గాల వద్ద ఒకరినొకరు పలకరించుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. మత పెద్దలు ఖురాన్‌చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహ్మద్ ప్రవక్త సందేశాన్ని వినిపించారు.

**ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ. ఎమ్మెల్యే :** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని ఈద్గా మైదానంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా, పలు పార్టీల నాయకులు పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీదు శుభాకాంక్షలుతెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ముస్లింలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.



ప్రత్యేక ప్రార్థనలను నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు



ముస్లిం సోదరులకు బక్రీదు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

# ఆలూరుకోనలో తొలిఏకాదశి వేడుకలు

తాడిపత్రిరూరల్, జూన్ 29 ప్రభాతవార్త

మండలంలోని శ్రీఆలూరుకోన రంగనాథస్వామి ఆలయంలో గురువారం తొలిఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో, అరటపిలకలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. ఉదయం స్వామివారికి సు ప్రభాతసేవ, తిరుమంజనసేవ, తోమాలసేవ, లక్ష తులసి అర్చన, మహానివేదన, మహామంగళహారతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంతో పాటు తాడిప త్రి పట్టణం, ఇతర ప్రాంతాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించు కున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి , ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీంలు ఏర్పాట్లను పర్యవేక్షిం చారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తొలి ఏకాదశిని పురస్కరించుకుని రాత్రి భజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.



శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం



ఆలయం ముందు ధ్వజస్తంభాన్ని పూలు, అరటిపిలకలతో అలంకరించిన దృశ్యం

# రెండవరోజు కొనసాగిన గడపగడపకు మన ప్రభుత్వం

బెలుగుప్ప, జూన్ 29 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలోని తగ్గపర్తి గ్రామంలో రెండవ రోజుకూడా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మాన్ని వైస్ ఎంపిపి పుష్పవతి, ఎంపిపి పెద్దన్న ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉరవకొండ వైకాపా ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డికి ఆ గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. విశ్వేశ్వర్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి ఈ నాలుగు సంవత్సరాల్లో జరిగిన నవరత్న పథకాల ద్వారా ప్రతి ఒక్కరూ లబ్ది పొందుతున్నారని సమస్యలు ఉన్న వారు తెలియజేస్తే మండల, గ్రామ అధికారులు వెంటనే పరిష్కరిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి 98 శాతం నెరవేర్చారని వారికి తెలిపారు. అందులో భాగంగా పత్రికా విలేకర్లతో విశ్వేశ్వ ర్‌రెడ్డి మాట్లాడుతూ.. మన ప్రభుత్వంపై విషంచిమ్ముతున్న ప్రతిపక్ష పార్టీలు దుష్ట చతుష్టయం అన్నారు. బస్సు యాత్ర, వారాహి యాత్ర, యువగల పాదయాత్రలు ఎన్ని చేసినా ఈ యాత్రలకు ప్రజల నుంచి స్పందన కరువైందని, వీరు చెప్పిన మాటలను ఎవరూ నమ్మరన్నారు. అనంతరం ప్రతిపక్ష పార్టీలు, అనుకూల మీడియాలు ఎన్ని చేసినా కూడా జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు విశ్వశిస్తున్నారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో జగన్ ప్రభుత్వమే మరల ముఖ్యమంత్రి అవుతారని ప్రజలందరూ జగన్‌ను ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తగ్గపర్తి మాజీ ఎంపిటిసి రాజగోపాల్, ప్రతాప్‌నాయుడు, నరేంద్ర, అనిల్, హరి, శ్రీరాములు, శేఖర్, రఘు, విజయ్‌కాంత్, జడ్పిటిసి మమత త్రిలోక్‌నాథ్‌రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగ,మండల కన్వీనర్ శ్రీనివాసులు, సర్పంచులు, ప్రభుత్వ అధికారులు, ఎంపిటిసిలు మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న విశ్వేశ్వర్‌రెడ్డి

# విందు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ప్రార్థనల్లో పాల్గొన్న ఎంఎల్ఏ

కదిరి, జూన్ 29 ప్రభాతవార్త

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని మున్సిపల్ చైర్‌పర్సన్ నజిమున్నీసా సాధిక్ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే డా.పివి. సిద్దారెడ్డి పాల్గొని వారు ఇచ్చిన ఆదిత్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ మధు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ ఆక్రమణలు, కబ్జాలపై జూడీషియల్, సీఐడీ విచారణ జరుపాలి..!

## - కోట్ల రూపాయలు సంపాధించాలన్న ఆలోచనలతో ప్రభుత్వ భూములను కాజేస్తున్నారు - కొందరు నాయకులు వ్యవహరిస్తున్న తీరుతో ప్రభుత్వానికి, పార్టీకు చెడ్డపేరు వస్తోంది - విలేఖరుల సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి

ఉరవకొండ, జూన్ 29 ప్రభాతవార్త

ఇటీవలి కాలంలో ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న భూ ఆక్రమణలు, ప్రభుత్వ భూమి రికార్డుల మార్పులు, కబ్జాలపై ప్రభుత్వం జూడీషియల్ లేదా సీఐడీచే సమగ్ర విచారణ జరిపి బాధ్యులు ఎవరైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి కోరారు. పట్టణంలోని స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు, ఉరవకొండ మండలాల్లో మండల రెవిన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరిగిన లావాదేవీలపై విచారణ జరిపితే ఎన్నో అవతకతకలు, అక్రమాలు వెలుగులోకి వస్తాయన్నారు. తమ ధన దాహం తీర్చుకోవడానికి కొందరు పార్టీకు, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని వారి ఆగడాలకు ఇప్పుడే కళ్లెం వేయకుంటే రాబోవు ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. నాయకులు, వారి ముఖ్య అనుచరులమనుకునే వారిపై ఒకటి తరువాత ఒకటి అన్నట్లు మీడియాలోనూ, బహిరంగంగా అనేక ప్రభుత్వ భూముల ఆక్రమణలు, కబ్జాలు, రికార్డుల మార్పుల ఆరోపణలు వెల్లువెత్తుతుంటే వారు నోరు మెదపకపోవడం బట్టి చూస్తే వాటికి బలం చేకూరుతోందన్నారు. భూమి ధరలు పెరుగడంతో కొందరు భూ బకాసురులుగా తయార య్యారన్నారు. ప్రభుత్వ భూములపై కన్నేసి దొంగ డాక్యుమెంట్లు సృష్టించడం వాటిని అడ్డుపెట్టుకొని రిజి స్ట్రేషన్లు చేయించుకోవడం ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత అధికమైందన్నారు. ఇటీవలి కాలంలో కూడేరు మండలంలో రియల్ వ్యాపారం అనూ హ్యంగా పెరిగిందని ప్రభుత్వ భూమి ఏదో, ప్రైవే టు భూమి ఎదో అర్థంకాని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. సొంత భూ మికి పక్కన ప్రభుత్వ ఉంద ంటే చాలు దాన్ని కలుపుకొని వెంచర్లు వేయడం పాట్లు విక్ర యించి సొమ్ము చేసుకోవడం జరుగు తోందన్నారు. కొందరి ధన దాహానికి పార్టీకు, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని తాను స్వయంగా ఇదివరకే పలు సందర్భా ల్లో ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారిని కట్టడి చేయాలని కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మో హన్‌రెడ్డి ఒక్క పైసా అవినీతికు తావులేకుండా దేశానికి ఆదర్శంగా పారదర్శక పాలన అందిస్తూ అందరి మన్ననలు పొందు తుంటే ఇక్కడ మాత్రం కొందరు నాయకులు, వారి అనుచరులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని రెచ్చిపోతున్నారని వారిపై ఇప్పటకైనా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో 175కు 175 స్థానాలు గెలవాలని సీయం లక్ష్యంగా పెట్టుకున్నారని ఆ లక్ష్యానికి ఉరవకొండ నుంచే తూట్లు పడకుండా చూసు కోవాలని వై.మధుసూదన్‌రెడ్డి కోరారు.



మాట్లాడుతున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి

# నగరంలో జులై 1న బస్సు యాత్రను దిగ్విజయవంతం చేద్దాం

## - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి - పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని పిలుపు

అనంతపురం అర్బన్, జూన్ 29 ప్రభాతవార్త

మినీ మేనిఫెస్టోలోని భవిష్యత్తుకు గ్యారెంటీ అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి చేపట్టిన బస్సు యాత్రను దిగ్విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పిలుపునిచ్చారు. గురువారం అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజమండ్రి మినీ మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని అంశాలు ఇంటింటికీ తెలియజేయాలన్నారు. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఒకటో తేది నియోజకవర్గంలో ప్రారంభమయ్యే బస్సు యాత్రను దిగ్విజయం చేయాలని పేర్కొన్నారు. బస్సు యాత్ర ఉదయం పదిన్నర గంటలకు జెఎన్‌టియు రోడ్‌లోని టిడ్కో ఇళ్ల వద్ద నుంచి ప్రారంభమై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో, హౌసింగ్ బోర్డ్ ఫెర్రర్ విగ్రహం, చెరువుకట్ట రోడ్డు, ఎన్టీఆర్ మార్గ్, గుత్తి రోడ్డు అన్న క్యాంటీన్, త్రివేణి మరువంక, కల్లూరి సుబ్బారావు మ్యూజియం, పీస్ మెమోరియల్ హాల్, ఎన్టీఆర్ మ్యూజియం(కోర్టురోడ్డు), మధ్యాహ్నం భోన విరాం, అనంతరం టవర్‌క్లార్, ఎన్టీఆర్ విగ్రహం, ఎర్రనేల కొట్టాల, రాజీవ్‌కాలనీ వారధి, మరాఠీ కాలనీ (రచ్చబండ) రాత్రి బస అక్కడే ఉంటుందన్నారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొని దిగ్విజయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, రాష్ట్రకార్యదర్శిలు దేవుళ్ల మురళీ, ఆదినారా యణ, తెలుగు మహిళా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ టి.స్వప్న, నగర్ మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, రాష్ట్ర మహిళా స్పోక్ పర్సన్ సంగా తేజస్విని, నగరాధ్యక్షుడు మారుతికుమార్ గౌడ్, పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, పార్లమెంట్ స్పోక్ పర్సన్ సరిపూటి రమణ, నారాయణ స్వామి యాదవ్, డాక్టర్ సెల్‌రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పిఎం లక్ష్మీప్రసాద్ టిఎన్‌టియుసి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గుర్రం నాగభూషణ, రైతు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాయల్ రఘునాథ్, రాష్ట్ర తెలుగు యువత జనరల్ సెక్రెటరీ బండినాగ, పార్లమెంటరీ వాణి జ్య సెల్‌జ నరల్ సెక్రెటరీ వంక దారు వెంకటకృష్ణ, పార్లమెం ట్ జనరల్ సెక్రెటరీ సుధాకర్ యాదవ్, ఎస్సీ సెల్ నియోజ కవర్గ అధ్యక్షులు వెంకటేష్, రాష్ట్ర బిసి సెల్ జనరల్ సెక్రెటరీ దాసరి శ్రీధర్, టిఎన్ టియుసి అధ్యక్షులు పూల బాషా, టిఎన్‌ఎస్‌ఎఫ్ స్టేట్ స్పోక్ పర్సన్ దూదేకుల రఫీ, తెలుగు యువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ, ఎస్టీసెల్ నగర అధ్యక్షుడు మనోహర్, నగర బిసి సెల్ అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ మార్కెట్ మహేష్, టిఎన్‌టి యుసి జనరల్ సెక్రెటరీ పావురాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

# పారిశుద్ధ్య లోపం ప్రజల పాలిట శాపం..?

## దోమలు బాబోయ్ దోమలు.. బెంబేలెత్తుతున్న ప్రజలు - చోద్యం చూస్తున్న అధికారులు.. నివారణ చర్యలు శూన్యం





పామిడిలో లోపించిన పారిశుద్ధ్యం



కాలువలో పేరుకుపోయిన చెత్త



మురుగునీరు ముందుకెళ్ళకుండా స్తంభించిపోయిన డ్రైనేజీ కాలువ.

పామిడి, జూన్ 29 ప్రభాతవార్త

డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థ ం.. పారిశుద్ధ్య లోపం ప్రజల పాలిట శాపంగా మారింది. అటు పట్టణం ఇటు గ్రామాల్లో దోమల బెడద అధికమైంది. పారిశుద్ధ్యం లోపించటం డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థంగా తయారవ్వటం డ్రైనేజీ కాలువల నుండి మురుగునీరు రోడ్లపై పారుతుం డటం కారణంగా దోమలకు నిలయంగా మారుతోంది. పలుచోట్ల మురుగునీటి కాలువల్లో చెత్తాచెదారం పెరిగిపోయి డ్రైనేజీ ఎక్కడికక్కడ స్తంభించిపోవటం ఫలితంగా దోమలు విజృంభిస్తూ దుర్వాసన వెదజల్లుతుండటంతో తామంతా రోగాలబారిన పడే ప్రమాదముందని ప్రజలు వాపోతున్నారు. దోమల బెడద అధికమవ్వటం, డ్రైనేజీ కాలువలను నుండి దుర్వాసన వెదజల్లుతుండటంతో ఇంటాబయట కూర్చొని మాట్లాడలేని పరిస్థితుల్లో దోమలు బాబోయ్ దోమలు అంటూ ప్రజలు బెంబేలెత్తుతునా న్నరు. వివిధ ప్రాంతాల్లోని మురుగునీటి కుంటలు చిన్నపాటి చెరువులను తలపిస్తూ దోమలకు అవాసాలుగా మారటం, డ్రైనేజీ కాలువల నుండి వెదజల్లుతున్న దుర్వాసనతో భయాందోళనతో జీవనం సాగించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రజాసంక్షేమం అభివృద్ధికి పాటుపడు తామని ప్రజల సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరిస్తూ పథకాలను నేరుగా వారి ధరికి చేరుస్తామని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చినా అధికారయంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోందన్నది పలువురి వాధన. ఎక్కడచూసినా పారిశుద్ధ్యం లోపించి డ్రైనేజీ అస్థవ్యస్థంగా మారిపోయి దోమలు విజృంభిస్తూ దుర్వాసన వెదజల్లుతున్నప్పటికీ నిర్మూలనా చర్యలు చేపట్టాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితం అవుతున్నారన్న ఆరోపణలు బలంగానే వినిస్తున్నాయి. పలుచోట్ల పారిశుద్ధ్యం డ్రైనేజీ అస్థవ్యస్థంగా మారిందని మురుగునీటి కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి డ్రైనేజీ ఎక్కడికక్కడ స్తంభించిపోవటంతో దుమలు విజృంభిస్తూ దుర్వాసన వెదజల్లుతోందని అనేకమార్లు సంబంధిత అధికా రుల దృష్టికి తీసుకెళ్ళినా కనీసం అక్కడ ప్రాంతాలను పరిశీలించిన పాపాన పోలేదన్నారు. దోమలు విజృంభిస్తుండటం ద్వార మాకు మా పిల్లలకు డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ ఇతరత్ర ప్రాణా ంతకమైన రోగాలు సంబవించే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు గుడ్‌నైట్ లిక్విడ్, మస్కిటోకాయిల్స్ ద్వార తాత్కాలిక ఉపశమనం పొందు తున్నామన్నారు. ప్రభుత్వం పారిశుద్ధ్యాన్ని నిర్మూలనకు రూ.లక్షల నిధులను వెచ్చిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు సక్రమంగా వినియోగించ లేన్న విమర్శలు వినిపిస్తుండగా పట్టణం, గ్రామాల్లో ఫాగింగ్ కార్యక్రమాలు ఏమా త్రం కానరాకపోవటం గమనించదగ్గ విషయం. పాలకులు, అధికార యంత్రా ంగా మారుతున్నారే కానీ పారిశుద్ధ్యం, డ్రైనేజీ సమస్యను మాత్రం పరిష్కరి ంచిన పాపాన పోలేదని పామిడి పట్టణానికి ఇదివరకు ఎంపిడిఓ, ఈఓఆర్‌డి ప్రత్యేకాధికారులుగా వ్యవహరించటం, ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్యదర్శి సైతం బాధ్యతలు చేపట్టినప్పటికీ పారిశుద్ధ్యం, డ్రైనేజీ సమస్య తీరకపోగా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైం దని పలు వురు వాఖ్యానిస్తుండటం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందిం చి పట్టణం, గ్రామాల్లో ఎప్పటికప్పుడు చెత్తదిబ్బ లను, పారిశుద్ధ్యాన్ని తొలగిం చి, అస్థవ్యస్థంగా మారిన డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయిస్తూ బ్లీచింగ్ పౌడ ర్‌ను చల్లించి క్లోరిన్ స్ప్రే చేయించి మురుగునీటి గుంతల్లో వేస్టు ఆయిల్, ఆయిలబాల్స్ వేస్తూ దోమలను నివారించడానికి ఫాగింగ్ వంటి కార్యక్ర మాలను చేపట్టాల్సిన అవసరం ఎంతైనావుందని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు



గ్రామంలో నీరేటికడవలను ఊరేగిస్తున్న దృశ్యం



గంగమ్మ, ఎల్లమ్మ ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

ఆత్మకూరు జూన్ 29 ప్రభాతవార్త

మండలంలోని పి.సిద్దరాంపురం గ్రామంలో తొలి ఏకాదశి పండుగను రైతులు ఘణంగా జరుపుకున్నారు. గురువారం రైతులు విత్తన ఏకాదశి పండుగను పురష్కరించుకుని పంటలు బాగా పండాలని, సకాలంలో వర్షాలు కురిసి, తెగుళ్లభారిన పంటలు పడకుండా మంచి దిగుబడి రావాలంటూ గంగమ్మ, ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం లేచిన వెంటనే అందరూ దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయాన్నే పెన్నానది నుండి నీరు ను తీసుకుని వచ్చి గ్రామంలో నీరేటికడవలను ఊరేగించారు. సాయంత్రం గంగమ్మ, ఎల్లమ్మ ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహి ంచి గ్రామంలో ఊరేగించడం జరిగింది.( గ్రామంలోని ప్రజలు భక్తి శ్రద్దలతో ఊరేగింపు కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఏకలవ్య జీవితం యువతకు స్ఫూర్తి దాయకం

## - ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాకే చిరంజీవి



ఏకలవ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సాకే చిరంజీవి

అనంతపురం సిటీ, జూన్ 29 ప్రభాతవార్త

ఏకలవ్య జీవితం నేటి యువ తకు స్ఫూర్తి దాయకమని ఎపి ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాకే చిరం జీవి పేర్కొన్నారు. తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఎరు కుల ఆరాధ్య దైవం ఏకలవ్య మహారాజ్ జయ ంతి వేడుకల ను గురువారం ఘనంగా నిర్వ హించారు. ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షు రాలు ముత్యాలమ్మ అధ్యక్షతన నిర్వ హించిన కార్యక్రమానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాకే చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విలు విద్యలో సాటి లేని వీరునిగా ఏకల వ్యుడు చరిత్రలో నిలిచాడన్నారు. గురువు లేకుండానే విలువిద్యను నేర్చుకుని గురువు మాటకోసం బొటనవేలును తృణప్రాయంగా అందించిన మహోన్న తుడు ఏకలవ్యుడు అన్నారు. యువత ఏకలవ్యుని జీవి తాన్ని ఆదర్శంగా తీసుకుని ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సాకే గోవిందు, నాయకులు సుంకన్న, ముత్యాలమ్మ, గంగు లమ్మ, ముసలయ్య, నాగార్జున, ముత్యాలప్ప, శేఖర్, అలివేలమ్మ, మీనాక్షి, ప్రమీళమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.